

వరసిద్ధుని సేవలో తిరువూరు ఎమ్మెల్యే

ప్రజాశక్తి- ఐరాల: శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని కృష్ణా జిల్లా తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాస్ రావు బుధవారం దర్శించుకున్నారు. వీరికి ఈవో పెంచల కిషోర్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేశారు. వారి వెంట సూరింటెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేకు చిత్రపటం అందిస్తున్న ఈఓ పెంచల కిషోర్

లెక్కలేని తనమా.. నిర్లక్ష్యమా..?

- మామిడి రైతుల ఆక్రందనలు
- పోరాటమే శరణ్యమంటున్న రైతన్నలు
- 15న మామిడి రైతుల ఆక్రందన సభ



కలెక్టరేట్ ఎదుట వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న మామిడి రైతులు (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

మామిడి రైతులంటే లెక్కలేని తనమా.. లేక నిర్లక్ష్యమా.. అంటూ మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఫ్యాక్టరీలు టన్నుకు రూ.8వేలు ఇవ్వాలని చెప్పినా కొన్ని జ్యూస్ ఫ్యాక్టరీల యాజమాన్యం కేజీకి రూ.5నుంచి 4లు మాత్రమే చెల్లించాలని, అయితే ప్రభుత్వం మాత్రం ఫ్యాక్టరీల నుంచి కూడా కేజీకి రూ.8లు ఇచ్చేలా చూస్తామని చెబుతోంది తప్ప ఆచరణలో జరగడం లేదు. అంతేకాకుండా ప్రభుత్వం ఇస్తామన్న సబ్సిడీ రూ.4లు కూడా రైతులకు అందకపోవడంతో రైతులు మండిపడుతున్నారు. దీంతో ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధం అవుతున్నారు. మామిడి రైతులు కష్టాలపై మామిడి రైతుల సంక్షేమ సంఘం ఈనెల 15వ తేదీ బంగారుపాళ్యం మార్కెట్ యార్డులో మామిడి రైతుల ఆక్రందన సభ నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున మామిడి రైతులను సమీకరించేందుకు సన్నద్ధమవుతోంది.

జిల్లాలోని బంగారుపాళ్యం మార్కెట్ యార్డులో నిర్వహించే ఈ ఆక్రందన సభకు సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు శ్రీనివాసరావు, రామకృష్ణ, వైసిపి చిత్తూరు నియోజకవర్గ నాయకుడు విజయానందరెడ్డి, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు, భారత రైతాంగ యువజన సంఘం అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు భాస్కర్ హాజరుకానున్నారు.

ఈ ఏడాది ఎన్నడూ లేనివిధంగా మామిడి రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. జిల్లాలోని 41,235 మంది మామిడిరైతులు 35 మామిడి గుజ్జు పరిశ్రమలకు, 38 ర్యాంపులకు మామిడి కాయలు సరఫరా చేశారు. మామిడి సరఫరాలోనూ రాజకీయ జోక్యంతో రోజుల తరబడి మామిడి రైతులు ర్యాంపులు, ఫ్యాక్టరీ ఎదుట పడిగాపులు పడ్డారు. తీరా పంట సరఫరా చేసి నెలలు గడుస్తున్నా ఫ్యాక్టరీల రైతులకు బిల్లులు చెల్లింపులో కోత పెడుతున్నారు. ప్రభుత్వ అధికారులతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు టన్నుకు రూ.8వేలు చెల్లించకుండా మామిడి రైతులను మోసం చేస్తూ రైతు ఖాతాల్లో టన్నుకు రూ.4 నుంచి 5 వేలు మాత్రమే జమ చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా మామిడి రైతులకు టన్నుకు రూ.8వేలు ప్రకటించారు. పంట దిగుబడి పెరిగిందని, జ్యూస్ ఎగుమతులు ఆగిపోయి ఫ్యాక్టరీ యజమానుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని రైతులు సహకరించాలని కోరారు. కాగా ప్రభుత్వ సబ్సిడీ రూ.150 కోట్లు అక్టోబర్ నెల మొదటి వారం నుండి రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్న ప్రభుత్వ హామీ ఉత్తుత్తి హామీగానే మిగిలిపోయింది. ఇప్పటి వరకు జిల్లాలో ఏ ఒక్క రైతుకు ప్రభుత్వ సబ్సిడీ జమకాకపోవడంతో మామిడి రైతులు గగ్గోలు పెడుతున్నారు. చిత్తూరు జిల్లాలో 3.30లక్షల టన్నుల తోతాపురి మామిడిని ఫ్యాక్టరీలకు, ర్యాంపులకు మామిడి రైతులు సరఫరా చేశారు. దీనికున్నోడికి దోచుకున్నంత చందనంగా మామిడి గుజ్జు పరిశ్రమలు, ర్యాంపుల యజమానుల మామిడి రైతులను నిలువునా దగా చేశారు.


జిల్లాలోని మామిడి జ్యూస్ ఫ్యాక్టరీలు రైతుల నుంచి మామిడిని తీసుకున్న 15 రోజుల తర్వాత బిల్లులను చెల్లించేవారు. అయితే ఈ సంవత్సరం చాలా ఫ్యాక్టరీల్లో ఇప్పటివరకు రైతులకు బిల్లులు చెల్లింపులు లేవు. మామిడి రైతుల నుండి వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు మామిడి సరఫరా చేసిన రైతుల నుండి బ్యాంకు ఖాతా వివరాలు, ఇన్వాయిస్, ఆధార్ నకలు తీసుకున్నారు. ఒకటికి రెండు సార్లు మామిడి సరఫరా చేసిన రైతుల వివరాలు సరిచూసుకున్నారు. కాని ఇదిగో అదిగో అంటూ ప్రభుత్వ సబ్సిడీ, జ్యూస్ ఫ్యాక్టరీలు చెల్లించాల్సిన బిల్లులు చెల్లించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

15న ఆక్రందన సభ

కడుపు మండిన మామిడి రైతులకు అండగా వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు మామిడి రైతు సంక్షేమ సంఘం అండగా నిలుస్తున్నాయి. మామిడి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన టన్నుకు రూ.8వేలు ఫ్యాక్టరీలు ఇచ్చిరీరాలని, ప్రభుత్వ సబ్సిడీ టన్నుకు రూ.4వేలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరుతూ ఈనెల 15వ తేదీ బంగారుపాళ్యం మార్కెట్ యార్డులో మామిడి రైతుల ఆక్రందన సభ నిర్వహించనున్నారు. ఈ సభకు జిల్లా వ్యాప్తంగా మామిడి రైతుల సమీకరించి పోరాటానికి సిద్ధమవుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలుపుకోవాలని గుజ్జు పరిశ్రమలు టన్నుకు రూ.8 వేలు చెల్లించాలని మామిడి రైతులు, మామిడిరైతుల సంక్షేమ సంఘం, వామపక్ష పార్టీల నేతలు, ప్రజా సంఘాలు కోరుతున్నారు.

మామిడి అఖిలపక్ష సమావేశాన్ని జయప్రదం చేయాలి

బంగారుపాళ్యం: మామిడి రైతుల అఖిలపక్ష సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లా మామిడి సంఘం అధ్యక్షులు జనార్ధన్, జిల్లా కార్యదర్శి మునీశ్వర్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.సురేంద్రన్, కోశాధికారి పిఎల్ సంజీవరెడ్డి కోరారు. బుధవారం సభకు సంబంధించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 50వేల మంది మామిడి రైతులు మామిడి సరఫరా చేసిన బిల్లుల కోసం పడిగాపులు పడుతున్నా ప్రభుత్వం, గుజ్జు పరిశ్రమ యాజమాన్యం చలనం లేకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన మేరకు టన్నుకు రూ.12వేలు, గుజ్జు ఫ్యాక్టరీలు రూ.8వేలు, ప్రభుత్వం నుంచి రూ.4లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 15న జరిగే మామిడి రైతుల ఆక్రందన సభకు జిల్లాలోని మామిడి రైతులు పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యక్షులు బి.మురళి, జి.త్యాగరాజరెడ్డి, కార్యదర్శి యు.సందీప్, తవణంపల్లె అధ్యక్షులు మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



మామిడి రైతుల సభ కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

చెరువులను మింగేస్తున్నారు..

- యథేచ్ఛగా ఆక్రమణలు..
- పట్టించుకోని అధికారులు

రాజులకాలం నాటి నుంచి చెరువులకు ఒక ప్రత్యేకత ఉంది. ఇటు సాగునీటికి, అటు తాగునీటికి దోహదపడేలా చెరువులు ఏర్పడ్డాయి. ఇంతటి ప్రాధాన్యత గల చెరువులు కనీసం సెంటు భూమి కూడా ఆక్రమణకు గురికాకూడదు అన్న ఉద్దేశంతో కొన్ని నియమ నిబంధనలను ఏర్పాటు చేశారు. చెరువుకు సంబంధించిన భూములను ఇతరులకు కట్టబెట్టే హక్కును జిల్లా మెజిస్ట్రేట్ కలెక్టర్‌కు కూడా ఇవ్వలేదు. ఎలాంటి ప్రయోజనం కోసమైనా చెరువులను ముట్టుకున్న చట్టపరమైన విధి విధానాలకు లోబడి జరగాలి. కానీ నేడు ఎక్కడ చూసినా యథేచ్ఛగా చెరువులు ఆక్రమణకు గురవుతున్నాయి.

జిల్లాలోని చెరువుల వివరాలు..

- మొత్తం చెరువులు- 4303
- ఆయకట్టు భూములు- 46,903 ఎకరాలు
- ఆక్రమణలకు గురైన చెరువులు- 1800
- కబ్జా భారిన పడిన విస్తీర్ణం- 1147 ఎకరాలు
- చిత్తూరు పరిధిలో చెరువుల విస్తీర్ణం- 630 ఎకరాలు
- ఆక్రమణలకు గురైన చెరువులు- 75 ఎకరాలు



చిత్తూరు నగర పరిధిలో ఆక్రమణకు గురైన చెరువు

ప్రజాశక్తి- పూతలపట్టు

చెరువులు ఉన్నన్ని రోజులే రైతులకు మనుగడ. గ్రామ సంపదగా భావించే చెరువులను కొందరు అక్రమార్కులు చేరబడుతున్నారు. పెద్ద గట్లు వేసి ఆక్రమిస్తున్నారు. ఈ ఆక్రమణ కారణంగా రెండు పంటలకు నీరు ఇవ్వాల్సిన చెరువులు ఒక పంటకు అందించలేని పరిస్థితికి వచ్చాయి. మరి కొన్నిచోట్ల సప్లై ఛానల్స్‌ను సైతం వదలకుండా ఆక్రమించుకోవడంతో విస్తారంగా వర్షాలు పడుతున్నా చెరువుల్లోకి చుక్కనీరు చేరని పరిస్థితి.

జిల్లా వ్యాప్తంగా వందలాది చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి. పూతలపట్టు, ఐరాల, కార్వేటి నగరం, జీడి నెల్లూరు, తవణంపల్లి, వంటి మండల ప్రాంతాల్లోని చెరువులు అత్యధికంగా ఆక్రమణలకు గురైనట్లు సమాచారం. చెరువులను పూడ్చి ఏకంగా వ్యవసాయ పంట పొలాలుగా మార్చేస్తున్నారు. మరి కొన్నిచోట్ల గ్రామాలకు పక్కనే ఉన్న చెరువుల్లో ఏకంగా నివాసగృహాలు ఏర్పడుతున్నాయి. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం పట్టినట్టు వ్యవహరిస్తుడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఎక్ సాల్ పట్టాతో...

చెరువుల్లో నీరు లేనప్పుడు వ్యవసాయానికి అణువుగా ఉంటే సాగుకు ఏడాది కాలానికి ఏక్ సాల్ పట్టాలు ఇస్తారు కొందరు. రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడు ఇబ్బడిముబ్బడిగా పట్టాలు ఇస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పట్టాల ముసుగులో కొందరు స్థిరాస్తి వెంచర్లు వేసుకున్నా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం..

- వెంకటేశ్వర రాజు, సూపరింటెంటెండ్ ఆఫ్ ఇంజినీర్



ఇది వరకే చెరువుల ఆక్రమణలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. చిత్తూరు జిల్లా వ్యాప్తంగా కమిటీల ద్వారా ఆక్రమణలకు గురైన చెరువులను గుర్తించే పనిలో ఉన్నాం. మా దృష్టికి వచ్చిన చెరువుల సమస్యలను పరిష్కరించాలని వెంటనే సంబంధిత తహశీల్దార్లకు నివేదికలు పంపుతున్నాం. త్వరలో వీటిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాం. ఎలాంటి వారు ఇందులో ఉన్న ఉపేక్షించేది లేదు.



వైద్యశిబిరం ఏర్పాట్లపై మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పీడీ

11న ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): ఈనెల 11వ తేదీన పివికెఎన్ కళాశాలలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని డిఆర్డిఏ పీడీ శ్రీ దేవి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డిఆర్డిఏ సమావేశ మందిరంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ ఈనెల 11న పివికెఎన్ కళాశాలలో జరుగనునన ఉచిత వైద్యశిబిరం ఏర్పాట్లుపై సంబంధిత అధికారులతో చర్చించి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అలాగే అధికారుల బృందం పివికెన్ కళాశాల సముదాయాన్ని సందర్శించి వైద్యశిబిరం నిర్వహణకు అవసరమైన రూములు, రోగులకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

పిహెచ్‌సి వైద్యుల సమస్యలు పరిష్కరించాలి

సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు

ప్రజాశక్తి- పుంగనూరు: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పిహెచ్‌సిలలో పనిచేస్తున్న దాదాపు 2,800 మంది డాక్టర్లు గత వారం రోజులుగా తమ సమస్యలు పరిష్కరించమని కోరుతూ సమ్మె నిర్వహిస్తున్నారని, వారి సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు డిమాండ్ చేశారు. బుధవారం పుంగనూరులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య సేవలందిచడంలో పిహెచ్‌సిల్లోకి డాక్టర్లు ముఖ్యపాత్ర పోషిస్తున్నారని, వీరి సమ్మె వలన చిత్తూరు జిల్లాలో పేద ప్రజలకు వైద్యసేవలు దూరమవుతున్నాయని, వెంటనే వారి ప్రతినిధులతో చర్చించి వైద్యుల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య, ఆరోగ్య సేవలు పూర్తిస్థాయిలో కొనసాగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఇన్‌సర్వీస్ డాక్టర్లకు పిజి సీట్లలో 30శాతం సీట్లను కేటాయించేవారని, దానిని రాష్ట్ర ప్రభుత్వం 15 శాతానికి తగ్గించిందని, దీనివల్ల ప్రభుత్వరంగంలో సేవలందిస్తున్న డాక్టర్లు అదనపు విద్యార్హతలు పొందడానికి, స్పెషలైజేషన్ కోర్సు చదవడం ద్వారా మరింత సేవలందించే అవకాశం తగ్గిపోయిందని, అందువలన గతంలో కేటాయించే సీట్లను కేటాయించమని వీరు కోరుకుంటున్నారని తెలిపారు. డాక్టర్లు ఎక్కువమంది ప్రయివేటు కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యసేవలందించడానికి మొగ్గు చూపుతున్నారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న డాక్టర్లకు ఈ సీట్లు కేటాయింపు ప్రోత్సాహకంగా ఉంటుందన్నారు. అలాగే ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, నోషనల్ ఇంక్రిమెంట్‌లు ఇవ్వాలని కోరారు.

శ్రీనిధి ద్వారా జిల్లాకు రూ.346 కోట్ల రుణాలు


ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): మహిళా స్వయం సహాయ సంఘాలకు శ్రీనిధి ద్వారా రూ.346 కోట్ల రుణాలు ఆర్థిక సంవత్సరంలో అందించినట్లు చిత్తూరు జిల్లా డీఆర్‌డిఏ పీడీ శ్రీదేవి తెలిపారు. బుధవారం డిఆర్డిఏ సమావేశపు మందిరంలో జిల్లాలోని ఏపీఎంలకు, సీసీలకు జిల్లా ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. బ్యాంకు లింకేజ్ మైక్రో క్రెడిట్ అన్యువల్ యాక్షన్ ప్లాన్ సప్లమెంటరీ ఎంసిపి, స్త్రీ నిధి, ఉన్నతి, ఉమెన్ లెడ్ ఎంటర్ప్రెనర్ ఇన్స్టిట్యూషన్ బిల్డింగ్, లైవ్ స్టాక్ ఆక్వా కల్చర్, మురింగా ప్లాంటేషన్‌పై క్లస్టర్ వైజ్‌గా, మండల వారీగా ప్రోగ్రెసివ్ రిపోర్ట్స్ పై రివ్యూ నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి స్త్రీనిధి ద్వారా జిల్లాలో రూ.346 కోట్లు రుణాలు, ఉన్నతి ద్వారా రూ.20 కోట్లు, సామాజిక పెట్టుబడి నిధి ఎంసిపి ద్వారా రూ.6 కోట్లు మంజూరు చేయాలని, పై వాటిని ప్రజలలోకి తీసుకెళ్లి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల మీద దృష్టి పెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని పీడీ తెలిపారు. ఈ సమావేశంలో డీపీఎంలు, ఏజీఎం, స్త్రీనిధి సిబ్బంది పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులకు భూమి పూజ

సూపర్ జీఎస్టీ అవగాహన కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి- బంగారుపాళ్యం

మండలంలోని రాగిమాలిపెంట సిసి రోడ్డు పనులకు నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ పాల్గొన్నారు. ఆర్ అండ్ బిశాఖ ఆధ్వర్యంలో 8 కిలోమీటర్లు పొడవు ఉన్న రోడ్డును రూ.2 కోట్ల రూపాయల వ్యయంతో మూడు నెలలలో సిసి రోడ్డు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అనంతరం మండల ప్రధానకేంద్రంలో ఇందిరమ్మ కాలనీ మెయిన్ రోడ్డులో సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్, ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం తీసుకువచ్చిన సూపర్ జీఎస్టీ వలన పేద ప్రజలకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఈ విషయంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవడమే కాకుండా తమ కుటుంబ సభ్యులకు ఇతర పౌరులకు అవగాహన కల్పించాలన్నారు. జీఎస్టీ 2.0 వల్ల కలిగే లాభాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, టిడిపి మండల గౌరవ అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు, సింగిల్ విండో ఛైర్మన్ హేమచంద్ర నాయుడు, మండల టిడిపి అధ్యక్షులు ధరణి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడు, సర్పంచ్ కోక ప్రకాష్ నాయుడు, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.



రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

నిధులకు ఎలాంటి కొరత లేదు

15 ఫైనాన్స్ జడ్పీ నిధులున్నాయ్: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

జిల్లాలోని వివిధ మండల ప్రత్యేక అధికారులు, వివిధ సంక్షేమ వసతి గృహాలను, అంగన్వాడీ కేంద్రాలను, ఓవర్ హెడ్ ట్యాంకులను క్షేత్రస్థాయిలో నెలకి రెండుసార్లు తనిఖీలు చేసి సమస్యలను గుర్తించి నివేదికలను తయారుచేసి సంబంధిత హెచ్ఒడీలకు అందజేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల సమస్యలపై దృష్టి సారించాలని, ఎస్సి, ఎస్టి, బిసి, కెజిబివి వసతి గృహాలలో తాగునీరు, మరుగుదొడ్ల సమస్యలపై తనిఖీలు నిర్వహించి నివేదికలను సిద్ధం చేయాలని తెలిపారు. నిధులకు ఎలాంటి కొరత లేదని, అంగన్వాడీ కేంద్రాలకు రూ.10 లక్షలు, వివిధ వసతి గృహాల అభివృద్ధి చేయడానికి రూ.20 లక్షలు నిధులు మంజూరు చేస్తామని, అందుకు కావలసిన నిధులు 15 కమిషన్, జడ్పీ నిధుల నుంచి అందజేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వసతి గృహాలు తనిఖీ చేసినప్పుడు సంక్షేమ వసతి అధికారి, ఉన్నాడా లేడా, పిల్లలకు మౌలిక వసతులు ఉన్నాయా లేవా గుర్తించాలని, పిల్లలు ఎలా చదువుతున్నారు, ప్రోగ్రెస్ రిపోర్టర్లను పరిశీలించాలన్నారు. వసతి గృహాలలో శానిటేషన్ పరిశీలించి అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని, వంటగదిలను పరిశీలించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలు పనితీరు, పిల్లలకి ఇచ్చే పౌష్టికాహారం పరిశీలించాలని ఏవైనా లోపాలు ఉంటే నివేదికలు సిద్ధం చేయాలన్నారు. అనంతరం ఆగస్టులో మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన కొన్ని సమస్యలను కలెక్టర్ ఆమోదించడం జరిగిందని, వెంటనే పనులు చేపట్టాలని, పూతలపట్టు మండలంలో పేటమిట్ట వద్ద అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాను, తాగునీటి పైపులైన్లు పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

పీహెచ్‌సీలో జీఎస్టీపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాలోని అన్ని పిహెచ్‌సిలు, విహెచ్‌సిలలో లోకల్ లీడర్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని డాక్టర్ సుధారాణి తెలిపారు. డిఎంఅండ్ హెచ్‌వో మాట్లాడుతూ పిహెచ్‌సి, విహెచ్‌సి వైద్యులు, సిబ్బంది లోకల్ మెడికల్ షాప్ వారితోకలిసి మందుల తగ్గుదలపై, డయాగ్నొస్టిక్ కిట్స్, సర్జికల్ గూడ్స్‌పై, ఇన్సూరెన్స్ బీమాలపై పూర్తి జీఎస్టీ తగ్గుదలను గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే 11వ తేదీన చిత్తూరులోని పివికెఎన్ కాలేజీలో నిర్వహించే ఉచితవైద్య శిబిరం గురించి చిత్తూరు పరిసరాల్లోని 10 మండలాల్లో తెలియజేసి ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. డాక్టర్లు అనిల్ కుమార్, ప్రవీణ, అనూష, నవీన్ తేజ్ రాయ్, రోజారాణి, మానిటర్ సెల్ స్టాఫ్ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న డిఎం అండ్‌హెచ్‌ఒ


ఇంటింటి ప్రచారంలో టిడిపి నాయకులు

చిత్తూరు నాలుగవ వార్డు పరిధిలో బుధవారం టిడిపి నాయకులు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. 4వ వార్డు పరిధిలో కాళేమ్మగుడి వీధి, గాండ్ల వీధి, శివాలయం వీధి, పాత పుత్తూరు రోడ్డులోని ఇళ్లు, దుకాణాల వద్ద కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజులు, నగర అధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి పచ్చయ్యప్ప, తెలుగు యువత మహిళా నాయకులు నళిని, లీలావతి వరలక్ష్మి, సబితా పాల్గొన్నారు.

కాణిపాకం ఛైర్మెన్‌గా మణినాయుడు

పాలక మండలి ఏర్పాటు


ప్రజాశక్తి- ఐరాల: కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయ పాలక మండలిని ప్రభుత్వం ప్రకటించింది. ఛైర్మెన్ మణినాయుడుతో పాటు 16 మంది పాలక మండలి సభ్యులను బుధవారం ప్రకటించింది. ఇందులో జనసేనకు ఇద్దరు, బిజెపి ఒకరు చొప్పున పాలక మండలిలో స్థానం కల్పించారు. పాలక మండలి ఛైర్మెన్‌గా మణినాయుడు, పూతలపట్టు నియోజవర్గం నుండీ చంద్రశేర్‌రెడ్డి, ఖాది సుధాక్‌రెడ్డి, పుట్ల నాగరాజు నాయుడు, కొత్తపల్లి శివప్రసాద్ (జనసేన), పెరుమాల్ సుబ్రమణ్యం (బిజెపి), కుప్పం నియోజకవర్గం నుండీ డాక్టర్ బివి.నరేష్ (జనసేన), తాడిపత్రి చంద్రకళ (టిడిపి), జీడి నెల్లూరు కెవిఎస్ అనసూయ్మ, దేవరకొండ సునిత పత్తిపాడు, టివి రాజ్యలక్ష్మి కర్నూల్, శ్రీపతి సతీష్ తెలంగాణా, కిలపర్తి రాజేశ్వరి మాడుగుల నియోజకవర్గం, పి.పద్మలత కనకరాజు చంద్రగిరి, వసంత కుప్పం, వి.శ్రీవాణి పీలేరు సభ్యులను ప్రకటించింది.



రాష్ట్ర ముఖ్యమంత్రితో కాణిపాకం ఆలయ ఛైర్మెన్ మణినాయుడు

కాణిపాకం దేవస్థానానికి స్కానింగ్ మిషన్లు

ప్రజాశక్తి- ఐరాల: శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో డొనేషన్ స్కానింగ్ మిషన్స్ మూడు విరాళంగా అందజేశారు. అన్నదానం, డొనేషన్ కౌంటర్, వినాయక సదన్, కౌంటర్‌లో ఏర్పాటు చేసిన మిషన్లను బుధవారం ఈవో పెంచల కిషోర్ ప్రారంభించారు. నిత్య అన్నదానం, గో సంరక్షణ ట్రస్ట్, ఆలయ అభివృద్ధి, పథకాలకు ఆన్లైన్లో విరాళాలు అందజేసిన వారు ఈ మిషన్లను ఉపయోగపడేలా ఈ సదుపాయాన్ని అందుబాటులోకి ఉంచామన్నారు. ఏయూ ఎస్వి కృష్ణారెడ్డి, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, యూనియన్ బ్యాంక్ జిఎం శ్రీనివాస్ కుమార్, తిరుపతి ఆర్ఎం సోమంచి శర్మ, యూనియన్ బ్యాంక్ కాణిపాకం మేనేజర్ నవీన్ పాల్గొన్నారు,



స్కానింగ్ మిషన్స్ అందజేస్తున్న యూనియన్ బ్యాంకు సిబ్బంది

పోలవరం రహదారి పరిశీలన

నివేదికలు పంపాలని అధికారులకు కలెక్టర్ సూచన

ప్రజాశక్తి- పూతలపట్టు: గత కొన్ని సంవత్సరాలుగా అధ్వానంగా ఉన్న పోలవరం రహదారిని చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే మురళీమోహన్ బుధవారం పరిశీలించారు. అదేవిధంగా పూతలపట్టు సమీపంలోని భీమా నదిపై ఉన్న వంతెనను పరిశీలించారు. వీటికి అవసరమైన నిధుల కోసం అధికారులు పరిశీలించి వెంటనే నివేదికలు పంపాలని ఆయన అధికారులకు సూచించారు. త్వరలోనే నిధులు విడుదల చేసి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కన్వీనర్ దొరబాబు మాజీ కన్వీనర్ చంద్రమౌళి పాల్గొన్నారు.



కోతకు గురవుతున్న భూములు

- చెక్ డ్యాంలకు సైడు వాల్స్ మరిచారు
- సారవంతమైన భూములకు నష్టం
- వ్యవసాయానికి దూరమవుతున్న రైతులు
- ఇదీ కౌండిన్య నది పరిసర ప్రాంతాల భూముల పరిస్థితి

ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం): పెద్దపంజాణి మండలం మీదుగా గంగవరం పలమనేరు రూరల్ మండలాలలో కౌండిన్య నది ప్రవహిస్తోంది. నీటి నిల్వల కోసం ప్రభుత్వం అక్కడక్కడా చెక్ డ్యాంలు నిర్మించింది. అయితే అయితే వాటికి సైడ్ వాళ్లు నిర్మించలేదు. దీంతో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు నీటి మట్టం ఎక్కువై పరిసర ప్రాంతాలలో సారవంతమైన సారవంత భూములపై నీరు ప్రవహిస్తోంది. భూములు కోతలకు గురై వ్యవసాయం చేయడానికి వీలు లేకుండా పోతోందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి పంట పొలాలను ఇలాగే వదిలేస్తున్నామని రైతులు పేర్కొంటున్నారు.

కోతకు గురవుతున్న భూములు

పలమనేరు రూరల్ మండలం లోని మొసలి మడుగు గ్రామ సమీపంలోని కౌండిన్య నది నీటి ప్రవాహం వ్యవసాయ భూములపై వృథాగా ప్రవహిస్తోంది. భూములు కోతకు గురై కొట్టుకు పోతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. భూములు కోతకు గురికాకుండా సిమెంటుతో సైడు వాళ్లు నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

చెక్ డ్యాంలకు సైడు వాళ్లు మరిచిపోయారు

గతంలో కౌండిన్య నదికి ఇరిగేషన్ డిపార్టుమెంటు వారు చెక్ డ్యాం నిర్మించారు. వర్షా కాలంలో కౌండిన్య నదిలో నీరు భారీగా ప్రవహించే సమయంలో నదికి ఆనుకుని ఉన్న రైతుల వ్యవసాయపంట భూములపై నెలలు తరబడి నీటి ప్రవాహం వెళుతోంది. ఈ భారీ నీటి ప్రవాహానికి పంట నష్టాలతో పాటు సారవంతమైన భూములు కూడా కోతకు గురై కొట్టుకు పోయి బండరాళ్లు తేలిపోయి వ్యవసాయానికి పనికి రాకుండా పోతున్నాయి. ఈ డ్యాంను లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించినా రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదు. ఒకవైపు నదిలో నీరు నిలవక, మరోవైపు నదిలో ప్రవహించే నీరంతా పొలాల మీదుగా వృథాగా తమిళనాడుకు వెళుతున్నాయని రైతులు తెలిపారు. ఒకవైపు రైతులు వ్యవసాయానికి వేలకు వేలు అప్పులు చేసి వేసుకున్న పంటలపై ఇలా ఏళ్ల తరబడి పొలాలపై బారీ నీటి ప్రవాహం వెళ్లడం వల్ల రైతులు పూర్తిగా నష్టపోతున్నారు.

నిబంధనలకు తిలోదకాలు

ఈ క్రమంలో అప్పటి ప్రభుత్వం నదిలో నీటి నిలువ కోసం కొన్ని చెక్ డ్యాంలను ఎత్తు పెంచే దశలో ఇరిగేషన్ డిపార్టుమెంటు మొసలిమడుగు గ్రామ సమీపంలోని కౌండిన్య నదికి పక్కనే వున్న పంటపొలాలను పరిశీలించి వ్యవసాయ భూములపై నీరు వెళ్లకుండా సిమెంటుతో సైడ్ వాల్ నిర్మాణం


రైతుల పొలాల మీదుగా వెళుతున్న చెక్ డ్యాం నీరు

చేపట్టి ఆ తరువాతే నదిపై నిర్మించిన చెక్ డ్యాంపై కొంత ఎత్తును తగినంత పెంచాలని నిర్ణయించారు. కాంట్రాక్టర్లు అవన్నీ పాటించకుండా మొదట చెక్ డ్యాం ఎత్తును 2 అడుగులపైన పెంచి సిమెంటుతో నిర్మాణం చేపట్టారు. కానీ పక్కనున్న పంట భూములపై భారీగా ప్రవహి స్తున్న కౌండిన్య నీటి ప్రవాహానికి గురవుతున్న భూములకు సైడ్ వాల్ నిర్మాణాన్ని మాత్రం ఏర్పాటు చేయకుండా కాంట్రాక్టరు ఆపేశారని అప్పటికే ఎన్నికల కోడ్ సమీపించడంతో చేసిన బిల్లులు రావనే ఉద్దేశంతో వది లివేశాడు. ఏడు ఏళ్లుగా కురుస్తున్న భారీ వర్షాలకు కౌండిన్య నదిలో ప్రవహించే నీరంతా పంట భూములపైనే నెలలు తరబడి 15 అడుగుల ఎత్తు నీటి ప్రవాహం ప్రవహిస్తోంది. ఈ భూములు వ్యవసాయానికి పనికిరాకుండా బండరాళ్లు తేలిపోయి 15 అడుగుల లోతుకు బావులుగా పెద్దపెద్ద వంకలుగా మారి బండరాళ్లు తేలిపోయాయి. ఈ వాగులు వంకలను పూడ్చడానికి లక్షలు ఖర్చు అవుతుంది. ఇంత ఖర్చులు రైతులు భరించలేక ఏళ్లతరబడి బీడు భూములుగానే దర్శన మిస్తున్నాయి.

నష్టపరిహారం ఇవ్వాలి



బీడు భూములుగా వదిలివేసి ఏళ్లు గడుస్తున్నా ఇంత వరకూ ఎలాంటి నిర్మాణం చేపట్టక పోవడంతో రైతులు పంటలు వేసుకోలేక, కుటుంబ పోషణకు అష్టకష్టాలు పడు తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు, ప్రజాప్రతి నిధులకు అనేక సార్లు అర్జీలు ఇచ్చినా ఎవరూ పట్టించుకోలేదు.. ఈ విషయాన్ని ప్రభుత్వం వెంటనే పరిశీలించి నదికి ఆనుకుని ఉన్న వ్యవసాయ భూములపై నీరు వృథాగా తమిళనాడుకు వెళ్లకుండా సిమెంటుతో సైడ్ వాల్ నిర్మాణం చేపట్టాలి.. కోతకు గురై బీడు భూములుగా మారిన వ్యవసాయ భూములకు నష్టపరిహారం ఇప్పించి కోతకు గురైన భూముల్లో వంకలు పూడ్చడానికి మట్టి తోలుకుని, అందులో మళ్లీ వ్యవసాయం చేపట్టేందుకు అయ్యే ఖర్చులను ప్రభుత్వమే ఇప్పించాలి. నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..

- ఉమాపతినాయుడు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు .

క్రైం న్యూస్


కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

పోలీసుల దాడి

కర్ణాటక మద్యం సీజ్

ప్రజాశక్తి - బైరెడ్డిపల్లి మండలంలోని నెల్లిపట్ల పంచాయతీ పరిధిలోని నల్లగుట్లపల్లి క్రాస్ వద్ద బుధవారం అర్ధరాత్రి సమయంలో నిర్వహించిన పికెటింగ్‌లో భారీగా మద్యం పట్టుబడింది. కర్ణాటక నుండి అక్రమంగా తరలిస్తున్న మద్యం సరుకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.80,640గా ఉన్నట్లు బైరెడ్డిపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ యూసుఫ్ తెలిపారు. కర్ణాటక రిజిస్ట్రేషన్ కలిగిన కేఏ 03 ఎం ఎం 1994 నంబరు కలిగిన మహేంద్ర వాహనంలో 21 కేసుల మద్యం తరలిస్తుండగా పోలీసులు గుర్తించి వాహనాన్ని అడ్డగించారు. మద్యం అక్రమ రవాణాకు పాల్పడిన వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. సత్యవేడు మండలానికి చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు వెంకట ప్రసన్న అనే వ్యక్తి మద్యం రవాణాకు పాల్పడినట్లు గుర్తించారు. వాహనం మాత్రం కర్ణాటక ఎబ్బీని గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఘటనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి, నిందితుడిని త్వరలో కోర్టుకు హాజరు పర్చనున్నట్లు తెలిపారు. ఈ స్పెషల్ రైడ్‌లో ఏఎస్ఐ మోహన్, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుళ్లు రంజిత్, వాసు, గణేష్, శరత్, వాసు లు పాల్గొన్నారు. మండలంలో ఇటీవలి కాలంలో పెరిగిపోతున్న మద్యం అక్రమ రవాణాను కట్టడి చేయడంలో భాగంగా ఇది ముఖ్యమైన చర్యగా భావిస్తున్నారు.

పేలుడు పదార్థాల రవాణా కేసులో నిందితుడికి ఐదు సంవత్సరాల జైలు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: 2019లో తమిళనాడు నుండి కుప్పంకు చట్టబద్ధ అనుమతి లేకుండా అక్రమంగా పేలుడు పదార్థాలను రవాణా చేస్తున్న నిందితుడు 'మురుగన్ మన్నుకన్'కు చిత్తూరు జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక ఐదు సంవత్సరాలు జైలు శిక్ష, ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ బుధవారం తీర్పునిచ్చారు. 2019 ఫిబ్రవరి 22వ తేది సాయంత్రం సుమారు 4.30 గంటలకు కుప్పం మండలం, కష్ణాపురం గ్రామం, మల్లనూరు , మల్లనూరు తిరుపత్తూర్ బీటీ రోడ్, భరత్ పెట్రోల్ బంక్ వద్ద అప్పటి కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జిటి నాయుడు వాహనాల తనిఖీ చేస్తున్న సమయంలో 8370 నంబర్ గల ఒక ట్రాక్టర్ తమిళనాడు నుండి కుప్పం వైపు వస్తున్న ట్రాక్టరు డ్రైవర్ మురుగన్ మన్నుకన్ పోలీసులను చూసి భారత్ పెట్రోల్ బంక్ వద్ద ట్రాక్టర్‌ను వదిలి పారిపోవడానికి ప్రయత్నించాడు. వెంటనే ఇన్‌స్పెక్టర్, సిబ్బంది అతన్ని కొంత దూరం వెంబడించి పట్టుకొని విచారించారు. అతను తన పేరు మురుగన్ మన్నుకన్ అని, అతను రాళ్లను పేల్చి జీవనం సాగించేవాడని, ఇందుకోసం అతనికి ఎలాంటి చట్టబద్ధ లైసెన్స్ లేదని, వెల్లూరు జిల్లాలోని అక్రమ విక్రేతల వద్ద నుండి తక్కువ ధరకే జెలటిన్ స్టిక్స్, డిటోనేటర్లు కొనుగోలు చేసి, వాటిని తమ గ్రామానికి తీసుకెళు తున్నానని ఒప్పుకున్నాడు. దీనిపై అప్పటి ఎస్ఐ ఈ వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడి వద్ద నుండి 40 డిటోనేటర్లు, 40 జెలటిన్ స్టిక్స్, ఒక మగ్గర్ బాక్స్, ఒక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు అనంతరం బుధవారం సెక్షన్ 235(2) ప్రకారం నిందితుడిని దోషిగా తేల్చిన చిత్తూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి అరుణ సారిక నిందితుడికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష, ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

ట్రాన్స్‌కో ఏఈగా రియాజ్ అహ్మద్

ప్రజాశక్తి- వెదురుకుప్పం: వెదురుకుప్పం మండలం, ట్రాన్స్‌కో ఏఈగా రియాజ్ అహ్మద్ బుధవారం బాద్యతలు స్వీకరించారు. ఆయన గతంలో చిన్న గొట్టి గల్లు మండ లంలో విధులు నిర్వహించే వారు. మండలంలో వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, సిబ్బంది ఆయనను సన్మానించారు.


ట్రాన్స్‌కో ఏఈ రియాజ్ అహ్మద్‌ను సన్మానిస్తున్న దృశ్యం


వెంకటేష్ కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ డాక్టరు కంచెర్ల శ్రీకాంత్


టిడిపి కార్యకర్తలకు ప్రముఖుల నివాళి

ప్రజాశక్తి -శాంతిపురం: విద్యుత్ షాక్ గురైన కెనమాకు లపల్లి పంచాయతీ కి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త వెంకటేష్‌కు, అనారోగ్యంతో మృతి చెందిన రాళ్ల బూదుగూరుకి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త రియాజ్‌కు, బెండనకుప్పంకు చెందిన సీనియర్ కార్యకర్త నారాయణమ్మ మంగళవారం మృతి చెందాడు. వారికి పలువురు టిడిపి నాయకులు బుధవారం నివాళులర్పించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కడ ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి మునిరత్నం, పికెఎం ఉడ ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, రెస్కో ఛైర్మన్ విజి ప్రతాప్, శాంతిపురం మండలం టిడిపి అధ్యక్షులు నందిగం ఉదయ్ కుమార్, క్లస్టర్ ఇన్‌ఛార్జులు రాజేంద్ర ప్రసాద్ , నాగరాజు , సింగిల్ విండో చైర్మన్ గోపాల్ , తదితరులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.


రక్త పరీక్షల శిబిరంలో పాల్గొన్న ప్రజలు

రక్త పరీక్షల శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- రామకుప్పం: ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో చేపట్టిన ఉచిత రక్త పరీక్షల శిబిరానికి మంచి స్పందన లభించిందని కూటమి నేతలు పేర్కొన్నారు. మండలంలోని విజలాపురం ప్రాథమిక ఆసుపత్రి పరిధిలో బుధవారం ఆనిగానూరు, బల్ల గ్రామ పంచాయతీలోని పేద ప్రజలకు 42 రకాల రక్తపరీక్షలు సేకరించారు. ఈనెల 8 నుండి నవంబర్ 22 వ తేదీ వరకు వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ప్రతిరోజు ఉదయం ఏడు నుంచి తొమ్మిది గంటల వరకు రక్త పరీక్షలు చేసు కోవాలన్నారు. శిబిరంలో మధుమేహం, లివర్ ప్రొఫైల్, కిడ్నీ, సిబిసి తదితర వైద్య పరీక్ష ఫలితాలు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ బోర్డ్ డైరెక్టర్ మునస్వామి, రామ్మూర్తి , నాగభూషణం, హెల్త్ అసిస్టెంట్ బాలు, పుష్పజ్యోతి, సంధ్య, రాధా గ్లోరీ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.


అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న దృశ్యం

ఎన్ఎస్ఎస్ అవార్డు గ్రహీతకు సత్కారం

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ఎన్ఎస్ఎస్ అవార్డు గ్రహీతకు సత్కారం చేసినట్లు సర్పంచ్ నిర్మల పేర్కొన్నారు. మండలంలోని బోడబండ్ల గ్రామానికి చెందిన ధనంజయ కుమారుడు రెడ్డి విశ్వ జిశ్వా ఈనెల ఆరో తేదీ రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతుల మీదుగా ఉత్తమ ఎన్ఎస్ఎస్ సేవ అవార్డు అందుకున్నారు. నెల్లూరు నారాయణ డెంటల్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీరుగా శిక్షణ పొందుతున్న సమయంలో గ్రామీణ ప్రాంత విద్యార్థి రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం గ్రామానికి గొప్ప పేరనిన్నారు. విద్యార్థి సేవలను గుర్తించి అవార్డు అందివ్వడం చాలా శుభ పరిమాణం అన్నారు. అనంతరం విద్యార్థిని దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత సీఐ నరసింహులు, వడ్డెర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మొగిలేశ్వర , గ్రామస్తులు నారాయణమ్మ, ఆదిలక్ష్మి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

జీఎస్‌టిపై అవగాహన

ప్రజాశక్తి -రొంపిచర్ల: పులిచెర్ల మండలం దిగువ పోకల వారి పల్లి పంచాయతీలోని ఎంజెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సూపర్ జిఎస్‌టి - సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎం జె ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎం పి అవినాష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం జిఎస్టి నోడల్ ఆఫీసర్ ఎస్ సాబ్ జాన్, పులిచెర్ల మండలం ఎంఈఓ లు సిద్దరామయ్య, పోకల తాతయ్య, పంచాయతీ సెక్రెటరీ రమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులిచర్ల జిఎస్టి నోడల్ ఆఫీసర్ ఎస్. సాబ్ జాన్, ఎంఈఓ సిద్దరామయ్య, ఎంఈఓ పోకల తాతయ్య, ఎంజీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ లు, విభాగాధిపతులు, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు

విద్యార్థులకు అవగాహన


ప్రజాశక్తి -యాదమరి: ప్రపంచ వ్యాప్తంగా డిస్లెక్సియా దినోత్సవం బుధవారం కాసిరాల హైస్కూలులో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ డిస్లెక్సియా లక్ష్యం గురించి వివరించారు. చదవడం, రాయడం, అక్షరాలను గుర్తించడం, ఉచ్చారణ, వంటి నైపుణ్యాలలో ఇబ్బందులు ఎదుర్కొనే పిల్లలు, పెద్దలపై అవగహన పెంపొందించడమే అన్నారు. నేడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పిల్లలను అర్థం చేసుకొని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం పిలుపు నిస్తుందని సీనియర్ గణిత ఉపాధ్యాయులు కనకాచారి అన్నారు. డిస్లెక్సియా సంకేతాలు చిన్నతనంలో నుండే కనిపిస్తాయని, క్రమబద్ధమైన ఫోనిక్స్ ఆధారిత బోధన అనే నిర్దిష్ట పద్ధతిని ఉపయోగించి పిల్లవాడిని చదవడం నేర్పించవచ్చని భౌతిక శాస్త్ర అధ్యాపకులు కె దామోదర రెడ్డి ఆశ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర రెడ్డి, దామోదర్ రెడ్డి, కనకాచారి, మదన్ మోహన్ రెడ్డి, చిన్నదొరై, షణ్మగం, ఆశ, నాగభూషణం, సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.



పోషకాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి శోభారాణి ఆధ్వర్యంలో పోషక మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన పోషక మాస వార్షికోత్సవాలు రాష్ట్రంలోని గర్భిణులకు, బాలింతలకు, చంటి పిల్లలకు, తల్లులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు. కొత్తపల్లి సెక్టార్ పరిధిలోని వివిపురం కటికపల్లి, పిల్లి గుండ్లపల్లి, దిగువ మంగుంట, బసివిరెడ్డి పల్లి అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఎస్ఆర్‌పురం మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ బొడిదేవరపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషక మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

రొంపిచర్ల: రొంపిచర్ల మండలం చిచ్చిలి వారి పల్లి పంచాయతీ లోక వారి పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పులిచెర్ల ఐసిడిఎస్ సూపరువైజర్ శిరీష ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. సూపర్వైజర్ శిరీష మాట్లాడుతూ గర్భిణులు , బాలింతలు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఒబేసిటీ (ఊబకాయం) బారిన పడకుండా, చక్కెర, నూనె పదార్థాలు వాడకం తగ్గించాలన్నారు. ఊబకాయం వల్ల శరీరంలో కొవ్వు పేరుకుపోతుందన్నారు. అధిక కొవ్వు వల్ల గుండెపోటు, మధుమేహం, బిపి పెరగడం, కాలేయ వ్యాధి, కొన్ని రకాల కేన్సర్లు లాంటి అనేక వ్యాధులు వస్తాయని, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని, ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


పశువులకు వైద్యం అందిస్తున్న వైద్యాధికారిణి

ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

పశువైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ, రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పాడి పశువు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని కటిక పల్లిలో బుధవారం అవగాహన కల్పించారు. ఇందులో అవకాశాన్ని ఆవులకు గర్భకోశ వ్యాధులకు నట్టల నివారణ పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. 20 వేల రూపాయలు విలువ చేసే మందులు సరఫరా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి శ్రీవిద్య , చిత్తూరు ఎడి డాక్టర్ రూప సుందరి, డాక్టర్ హేమంత్ కుమార్, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ యషిత, స్థానిక సర్పంచ్ మార్కొండయ్య, వెటర్నరీ అసిస్టెంట్లు, పశు వైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

బస్సు షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు

- పాలకులు గుర్తించాలి
- మాల మహానాడు నాయకుల వినతి

ప్రజాశక్తి- పుంగనూరు: పట్టణంలో పలుచోట్ల బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు వేచి ఉంటూ తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని, వెంటనే పాలకులు గుర్తించి బస్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఆర్ అశోక్ బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పుంగనూరు నలువైపులా ఉన్న గ్రామాల నుండి వేరే రాష్ట్రాల నుండి ఎంతో మంది నిత్యం పుంగనూరు, పక్కన ఉన్న కర్ణాటకకు ప్రజలు ప్రయాణం సాగిస్తుంటారు. ప్రయాణం చెయ్యడానికి బస్ షెల్టర్ వద్దే నిలబడు తున్నారని వారు పేర్కొన్నారు. కానీ రోడ్డు విస్తరణ పనులు చేసే టప్పుడు పట్టణంలో ఉన్న బస్ షెల్టర్‌లు తీసివేశారన్నారు. ఇప్పుడు ప్రజలు నిలబడడానికి షెల్టర్ లేక ఆడ బిడ్డలు టాయ్‌లెట్లు లేక, ముసలి వాళ్లు అనారోగ్యంతో , బాధపడుతున్న వాళ్లు, విద్యార్థులు, ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. నాయకులు, అధికారులు, ప్రజల కష్టాలు గుర్తించి వెంటనే బస్ షెల్టర్‌లు, మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు.


బస్ షెల్టరు లేక ఎండలోనే నిల్చున్న విద్యార్థులు

అడవులను కాపాడి వన్యప్రాణులను రక్షిద్దాం

ప్రజాశక్తి-కుప్పం: వాతావరణ సమతుల్యం కోసం అడుగులను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కుప్పం ఎఫ్ఆర్ఓ జయశంకర్ పేర్కొన్నారు. వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా కుప్పం గరికిచినేపల్లి హై స్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి అటవీ సిబ్బంది మొక్కలు నాటారు.


మొక్కలు నాటుతున్న అటవీశాఖాధికారులు

కాణిపాకం ఆలయ డైరెక్టర్లుగా ఇద్దరికి అవకాశం

ప్రజాశక్తి-కుప్పం: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ పాలక మండలి డైరెక్టర్లుగా కుప్పం నియోజక వర్గంలో సంబంధించి ఇద్దరికి అవకాశం లభించింది. 16 మంది సభ్యులతో కాణిపాకం ఆలయ కమిటీని ప్రభుత్వం నియమించింది. ఇందులో జనసేన కుప్పం ఇన్‌చార్జ్ డాక్టర్ బి వి నరేష్ తో పాటు టిడిపి మహిళా నేత నులుకుంట వసంతమ్మకు డైరెక్టర్లుగా అవకాశం కల్పించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కుప్పం ప్రాంతానికి చెందిన ఇద్దరికీ కాణిపాకం ఆలయ పాలకమండలిలో అవకాశం కల్పించడం పట్ల కుప్పం ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డైరెక్టర్లుగా నియ మితులైన నరేష్, వసంతమ్మ లను కూటమి శ్రేణులు ఘనంగా సత్కరించాయి.


కాణిపాకం ఆలయ డైరెక్టర్లుగా వసంతమ్మ, బివి నరేష్

ప్రధాన న్యాయమూర్తిపై దాడి హేయమైన చర్య

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై మతోన్మాద అడ్వకేట్ దాడికి వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై ఒక మతోన్మాద అడ్వకేట్ అవమానకరంగా దాడి చేయడాన్ని సిపిఐ తీవ్రంగా ఖండిస్తున్నదని, న్యాయమూర్తులపై అసభ్యంగా అవమానకరంగా దాడి చేసిన అడ్వకేట్‌పై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని కోరారు. భవిష్యత్తులో న్యాయస్థానంలో ఆవరణంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.విజయ గౌరీ, ఏ.జమీలాబీ, బి.కుమారి, వి.కోమల,పి. గజేంద్రబాబు, హెచ్.బాలాజీ రావు, ఎస్.దేవయాని పాల్గొన్నారు.

ఆరోగ్య విస్తరణాధికారుల సంఘం ఏర్పాటు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎంపీహెచ్ఈవో, సీహెచ్‌వో సంఘం నుంచి తాము విడిపోయి రాష్ట్ర స్థాయిలో కొత్తగా రాష్ట్ర బహుళార్థ సాధక ఆరోగ్య విస్తరణ అధికారుల సంఘం (ఎంపీహెచ్ఈవో)ను ఏర్పాటు చేసుకున్నామని ఎంపీహెచ్ఈవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివయ్య తెలిపారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎంపీహెచ్ఈవో, సీహెచ్‌వో రెండు క్యాడర్లు కలిసి ఒకే అసోసియేషన్‌లో ఉన్న కారణంగా తమ క్యాడర్ చాలా నష్టపోయిందని ఆవేదన చెందారు. ఎంపీహెచ్ఈవో క్యాడర్‌లో రాష్ట్రంలో మొత్తం 1100 మంది ఉద్యోగులు ఉన్నామని చెప్పారు. తమ ప్రధానమైన డిమాండ్ల సాధనకు ప్రభుత్వం దృష్టికి ఎంపీహెచ్ఈవోల సమస్యలను తీసుకెళ్తామని చెప్పారు. సిహెచ్‌వో బేసిక్‌తో సమానంగా ఎంపీహెచ్ఈవో బేసిక్ ఉండాలనీ, తమ క్యాడర్‌కు గెజిటెడ్ హోదా కల్పించాలనీ, ఎంపీహెచ్ఈవో క్యాడర్‌ను మండల హెల్త్ ఆఫీసర్‌గా మార్పు చేయాలని, అబాలిష్ అయిన ఎంపీహెచ్ఈవో పోస్టులను జిల్లా, ఆర్డీ, అర్బన్ హెల్త్ సెంటర్స్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, మున్సిపాలిటీ కార్యాలయాల్లోనూ సర్దుబాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామరాజు, కోశాధికారి విద్యా సాగర్, సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఆరోగ్య విస్తరణాధికారుల సంఘం నాయకులు

ఫిజీషియన్ అసిస్టెంట్ల సేవలు కీలకం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆరోగ్యరంగంలో ఫిజీషియన్ అసిస్టెంట్లు అందిస్తున్న అహర్నిశలు సేవలు, వైద్య వ్యవస్థలో వారి ముఖ్యపాత్రను గుర్తిస్తూ జాతీయ ఫిజీషియన్ అసిస్టెంట్ డే- 2025ను ది అపోలో యూనివర్సిటీలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్, అలైడ్ హెల్త్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ఎఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె.అగస్టిన్, అపోలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పొతరాజు అతిథులుగా హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్ అసిస్టెంట్స్ అధ్యక్షురాలు, రైట్ రీసెర్చ్ అకాడమీ డైరెక్టర్ గోమతి సుందర్, చెన్నై అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ అండ్ అలైడ్ సైన్సెస్ డీన్, హెడ్ ప్రొఫెసర్ డి.జగదీశ్వరన్ పాల్గొన్నారు. డాక్టర్ అల్ఫ్రెడ్ మాట్లాడుతూ, ఫిజీషియన్ అసిస్టెంట్లు రోగులు, డాక్టర్ల మధ్య కీలకమైన బ్రిడ్జ్ పాత్ర పోషిస్తున్నారని, వారు పేషంట్ల సమస్యలను సక్రమంగా అర్థం చేసుకుని, తగిన వైద్యసేవలను అందించడంలో ప్రధాన భాగస్వాములని వారు కేవలం సహాయక సిబ్బంది మాత్రమే కాదని, భవిష్యత్తులో రోగుల భద్రత, వైద్యసేవల నాణ్యతను మెరుగుపరిచడంలో అలాగే డాక్టర్లపై పని ఒత్తిడిని తగ్గించడంలో ఫిజీషియన్ అసిస్టెంట్ల పాత్ర మరింత ప్రాముఖ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ పోస్టర్, టాలెంట్ షో విజేతలకు బహుమతులు అందజేశారు.




ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

స్వచ్ఛందంగా రక్త పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం నియోజకవర్గ పరిధిలోని ప్రజలు స్వచ్ఛందంగా రక్తపరీక్షలు చేయించుకోవాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు భవ్య హెల్త్ సర్వీసెస్ వారు యూనివర్సల్ హెల్త్ క్లినిక్ ద్వారా 47 ఉచిత రక్త పరీక్షలను నిర్వహించేందుకు సంబంధించి బుధవారం కుప్పం ఏరియా ఆసుపత్రిలో రక్త పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు. కుప్పం నియోజకవర్గ పరిధిలోని 90 వేల మందికి 47 రకాల రక్త పరీక్షలను నిర్వహిస్తామని హెల్త్ మొబైల్ వ్యాన్ ద్వారా ప్రతి గ్రామానికి వెళ్లి రక్త పరీక్షలు నిర్వహించేందుకు సంబంధించి హెల్త్ మొబైల్ వ్యాన్ ను కడపిడి వికాస్ మర్మత్, ఎమ్మెల్సీ శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా ఉచిత రక్త పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కడపిడి వికాస్ మరమ్మత్, కూడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, టిడిడి బోర్డు సభ్యుడు శాంతారామ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మునిరాజు, బాబు రెస్కో చైర్మన్ ప్రతాప్ , మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కడ అడ్వైజర్ కమిటీ సభ్యుడు రాజ్ కుమార్,మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, జనసేన నేత నరేష్, కౌన్సిలర్లు జిమ్ దాము జాకీర్, సోమశేఖర్, సురేష్, రాష్ట్ర నేత గోపీనాథ్ ఆర్ఆర్ రవి పాల్గొన్నారు.


గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదుల స్వీకరిస్తున్న దృశ్యం

టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్‌సెల్

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం టిడిపి కార్యాలయంలో బుధవారం జననాయకుడు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. కుప్పం నియోజక వర్గ ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు జననాయకుడు గ్రీవెన్స్ లో ఫిర్యాదులు చేయవచ్చన్నారు. దీనికి సంబంధించి బుధవారం కడ అడ్వైజరీ కమిటీ సభ్యులు సుగుణమ్మ, సతీష్ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు శారదమ్మ, జనసేన వీర మహిళ నవనీత, కో క్లస్టర్ గాయత్రి, టిడిపి జనరల్ సెక్రెటరీ రాధా గ్రీవెన్స్ లో పాల్గొని ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు.